విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 15, అక్టోబరు -2024 4 పేజీలు

ప్రశాంతంగా ముగిసిన మద్యం దుకాణాల కేటాయింపులు : కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు : జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీడిప్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసినట్లు కలెక్టర్ఒ.ఆనంద్వెల్లడించారు.సోమవారంనెల్లూరునగరంలోని శ్రీ వెంకటేశ్వర కస్తూర్బ కళాక్షేత్రంలోమద్యం దుకాణాల కేటాయింపునకు లక్కీడిప్ ప్రక్రియను ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం 8గంటల ప్రారంభమైన లక్కీడిప్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భారీగా చేరుకున్న దరఖాస్తుదారులతో కళాక్షేత్రం కిటకిటలాడింది. ప్రశాంతంగా నిర్వహించిన దుకాణాల లక్కీడిప్ ప్రక్రియ మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంతంగా,పారదర్శంగా మద్యం దుకాణాల కేటాయింపు లక్కీడిప్ ప్రక్రియ పూర్తయినట్లుచెప్పారు.రెండు టేబుళ్లను ఏర్పాటుచేసి ఒక్కొక్క టేబుల్ వద్ద ఇద్దరు వీడియో గ్రాఫర్లతో పూర్తి ప్రక్రియను వీడియోగ్రఫి చిత్రీకరించినట్లు చెప్పారు. ఒక టేబుల్ వద్ద తాను, మరొక టేబుల్ వద్ద జాయింట్ కలెక్టర్ పూర్తిగా

2

పల్లె పండుగ..ప్రగతికి బాసట :శాసనసభ్యులు ఇంటూరి

విశాలాంధ్ర - ఉలవపాడు : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద.. ఉలవపాడు మండలం పెద్దపట్టపు పాలెం గ్రామంలో రూ.34.86 లక్షల నిధులతో నూతన సిసి రోడ్లు, చాకిచెర్ల గ్రామంలో రూ.30.53 లక్షలతో సిసి రోడ్లు, చాగోల్లు గ్రామంలో రూ.27 లక్షలతో సిసి రోడ్లు నిర్మాణానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం పంచాయతీ రాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని,.. ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి తీసుకువచ్చారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని అన్ని పంచాయతీల మౌలిక వసతులు కల్పన

2

ఒక్క ప్రాణనష్టం కూడా జరగకూడదు- మంత్రి నారాయణ

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాష్ట్రంలో తుఫాను ప్రభావం వల్ల భారీ వర్షాలు కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి తుఫాను నేపథ్యంలో తీసుకోవాల్సినచర్యల పై నెల్లూరుమున్సిపల్ కార్యాలయంనుండి మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆయన చెప్పారు.రాష్ట్రంలో ఎక్కడా కూడా వర్షాల వల్ల ప్రాణనష్టంజరగకుండాముందస్తు చర్యలుతీసుకోవాలని ఆయనఅధికారులకుసూచించారు. రాష్ట్రంలో 14నుండి 17వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని అని చెప్పారు. రాష్ట్రంలో మున్సిపల్ పట్టణ ప్రాంతాల్లో కాలులు శుభ్రం చేయాలని ఆయన అన్నారు. పట్టణ ప్రాంతాల నుండి కాలువలు ద్వారా ప్రవహించే నీటిని చివరి వరకు కూడా ప్రవహించే విధంగా ఆక్రమణ లేకుండా చూడాలని ఆయన అధికారులు ఆదేశించారు. పట్టణం నుండి ప్రవహించే కాలువలు కాలువలో కలిసే చోట విశాలంగా ఉండే విధంగా అడ్డుకట్టలు లేకుండా చూడాలన్నారు.భారీవర్షాలునేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికిఅవసరమైనఆహారం, త్రాగునీరు, పాలు సరఫరా చేయాలని ఆయన సూచించారు. భారీవర్షాలవల్ల దెబ్బతిని ఇండ్లను, గృహాలను పరిశీలించి అక్కడినుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా త్రాగునీరు సరఫరా చేయడానికి ట్యాంకర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు.అలాగేవిద్యుత్ సరఫరా మెరుగు పరచడానికి అవసరమైన మ్యాన్ పవర్నుఏర్పాటుచేసుకోవాలన్నారు. అవసరమైతే ఇతర మున్సిపాలిటీల నుండి సిబ్బందిని, వాహనాలను తెప్పించు కోవాలని ఆయన సూచించారు. జెసిబిలను ట్రాక్టర్లను సిద్ధం చేసు కోవాలని ఆయన చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ,డిప్యూటీవ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్, అడిషనల్ కమిషనర్ శర్మద,డిప్యూటీవ్ కమిషనర్ చెన్నుడు, ప్రజా ఆరోగ్యశాఖ ఎస్ఇ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు జిల్లాలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు

బంగాళాఖాతంలో అప్పపీడన ప్రభావం అప్రమత్తం చేసిన కలెక్టర్ ఆనంద్ విద్యా సంస్థలకు సెలవు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : బంగాళాఖాతంలో అల్పపీడనంతో ఏపీలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. నెల్లూరు, ప్రకాశం జిల్లాలో తెల్లవారుజాము నుంచి వర్షం పడుతోంది. కొన్ని చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. నెల్లూరు,జిల్లాలో విద్యాసంస్థలకు సెలవు ప్రకటిం చారు.నెల్లూరు జిల్లాలోని ఇందుకూరిపేట, కోవూరు, కొడవలూరు మండలాల్లో ఎడతెరిపిలేకుండా భారీగా కురుస్తోంది. నెల్లూరు జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ఆనంద్ తెలిపారు. ఇబ్బందికర పరిస్థితులు తలెత్తితే 0861-2331261, 7995576699, 1077 నంబర్లకు కాల్ చేయాలని ప్రజలకు సూచించారు. డివిజన్, మండల కేంద్రాల్లోనూ కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేయాలని.. రెవెన్యూ, నీటిపారుదల అధికారులు పెన్నా నది గట్లు పరిశీలించాలని ఆదేశించారు. సముద్ర తీర ప్రాంత ప్రజలను ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. మత్స్యకారులు చేపలవేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చ రికలు జారీ చేశారు. మరోవైపు జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సోమవారం సెలవు ప్రకటించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నగరంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. గాంధీబొమ్మ, సండే మార్కెట్, సంతపేట, క్టవీఆర్ పెట్రోల్ బంక్, కొండాయాపాళెం గేట్, పొదలకూరురోడ్డు ప్రాంతాల్లో వర్షపునీరు రహదారులపై ప్రవహించింది. ఫలితంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలాగే కావలి నియోజక వర్గంలో కావలి, బోగోలు, దగదర్తి, అల్లూరు మండ లాల్లో నిన్న రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. మర్రిపాడులో మన్నేరు వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని పెన్నా పరి వాహక ప్రాంత ప్రజలను అధి కారులు అప్రమత్తం చేశారు. పెన్నా నదిలోకి ఎవరూ వెళ్లొద్దని సూచిం చారు. ఏఎస్పేటలో వర్షపు నీరు రోడ్లపై ప్రవహించడంతో స్థానికులు ఇబ్బంది పడ్డా రు. మత్స్యకారులు సముద్రపు వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. తుపాను ప్రభావంతో మరో మూడు రోజుల పాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతోపాటు అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. తుఫాన్ హెచ్చరికతో జిల్లా మొత్తాన్ని అప్రమత్తం చేసిన కలెక్టర్ జిల్లాలోని జిల్లాలోని అన్ని డివిజన్ కేంద్రాలలో ప్రత్యేకంగా సెల్లు ఏర్పాటు చేసి దానికి 24ఐ7 అధికారులు అందుబాటులో ఉంటారని ఎక్కడ ఏ ప్రాంతంలో ఎటువంటి సమస్య వచ్చినా ఫోన్ చేసిన వెంటనే తక్షణం దానికి తగిన ఏర్పాటు చేసేందుకు అధికార యంత్రం గాని జిల్లా కలెక్టర్ సిద్ధం చేశారు అదేవిధంగా నెల్లూరు జిల్లాలోని ముఖ్యంగా సముద్రతీరా ప్రాంతాల్లోని మత్స్యకారులను ఎవరిని వేటగాకుండా అవసరం వారికి అవసరమైనటువంటి ఆహారము మంచినీరు పాలు వంటివి సిద్ధం చేయడమే కాకుండా వారి తరలించేందుకు వాహనాలను కూడా ఆ ప్రాంతాలలో ఏర్పాటుచేసి అప్రమత్తం చేశారు ఏది ఏమైనా రానున్న మరో రెండు రోజుల్లో ఇదే పరిస్థితి జిల్లాల్లో కొనసాగుతుందని కనుక ఎవరు కూడా అవసరమైతే తప్ప బయటకు వెళ్ళవద్దని అదేవిధంగా విద్యుత్ శాఖ వారు కూడా జిల్లాలోని అన్ని ప్రాంతాలలో ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసి విద్యుత్తు వైర్లు ఎక్కడైనా తెగిపోయిన లేదా స్తంభాలు విరిగినట్లు ఉండిన తక్షణం వాటి మరమ్మత్తు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు అధికారులు అధికార యంత్రంగా సిద్ధమైంది అలాగే రెవెన్యూ పోలీస్ యంత్రాంగం కూడా టీములుగా ఏర్పాటు చేయడం జరిగింది ఇప్పటికే కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన ఆదేశానుసారం జిల్లా అధికార యంత్రాంగం గజ ఈతగాలను అందుబాటులో ఉంటుంది అదేవిధంగా

2

అదుపు తప్పిన కారు.. ఇరువురి మహిళల మృతి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : కారు అదుపు తప్పడంతో ఇద్దరు మహిళలు మృతి చెందిన సంఘటన ఇక్కడ చోటు చేసుకుంది. మండలంలో సోమవారం వేకువ జామున 4 గంటలకు పోకూరు గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన కాలే సామ్రాజ్యం. లింగా బత్తిని సులోచన కుటుంబ సభ్యులు నల్లదలపూర్లోని మనవరాలు వివాహానికి హాజరయ్యారు. తిరిగి మరల 4 గంటలకు పోకూరు బయలుదేరి నల్లదళపూర్ గ్రామం దగ్గరలో మలుపు వద్దకు వెళుసరికి ఎర్టిగా కారు డ్రైవర్ అయినా పులి సుకుమార్ అనే అతను అతివేగంగా అజాగ్రత్తగా నడినాకె, కారు అదుపుతప్పి ప్రక్కన ఉన్న నీళ్లు లేని కాలవలోకి వెళ్లి గట్టును ఢీకొంది. దీంతో కాలే సామ్రాజ్యం. లింగా బత్తిన సులోచన అనే ఇద్దరు మహిళలకు తలకు బలమైన దెబ్బలు తగిలి ఆసుపత్రికి వచ్చిన వెంటనే చనిపోయారు. వలేటివారిపాలెం ఎస్సై.మరిడి నాయుడు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తుమ్మలపెంట సముద్ర తీరాన్ని పరిశీలించిన కావలి ఆర్డిఓ వంశీకృష్ణ

విశాలాంధ్ర-కావలి రూరల్ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావం వల్ల భారీ వర్షాలు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకుంటే ఎంతటి విపత్తును అయినా దీటుగా ఎదుర్కొంటామని కావలి ఆర్డిఓ వంశీకృష్ణ పేర్కొన్నారు. సోమవారం కావలి మండలం తుమ్మలపెంట సముద్రతీరానికి ఆర్డిఓ వంశీకృష్ణ సిబ్బందితో వచ్చి పరిశీలించారు. వివిధ శాఖలను సమన్వయం చేసుకుంటూ సైక్లోన్ ను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎప్పటికప్పుడు అధికారులను అలెర్ట్ చేస్తూ తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతబడిన దెబ్బతిన్న ఇళ్లలో ఎవరు నివాసం ఉండవద్దని సూచించారు. మత్స్యకారులు 17వ తేదీ వరకు వేటకు వెళ్లొద్దని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఈ విపత్తును ఎదుర్కొంటామన్నారు. రాముడు పల్లిపాలెం, కరేటివారి పాలెంలోని తుఫాన్ షెల్టర్ లను పరిశీలించి అక్కడ విధులు నిర్వహిస్తున్న వీఆర్వోలు పివి రమణ, కిరణ్, పంచాయతీ కార్యదర్శి నరేంద్రలను అక్కడ వున్న మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు.

ప్రశాంతంగా ముగిసిన మద్యం దుకాణాల కేటాయింపులు : కలెక్టర్ ఆనంద్

(మొదటి పేజీ తరువాయి)

ప్రక్రియను పర్యవేక్షించినట్లు చెప్పారు. ఆయా షాపులకు టెండర్లుదాఖలు చేసిన దరఖాస్తుదారుల సమక్షంలోనే లక్కీడిప్ తీసి షాపు దక్కించుకున్న వారి పేరును ప్రకటించినట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లాలో182 మద్యందుకాణాలకు3872మంది టెండర్లు దాఖలు చేయగా, 182 మద్యం షాపులకు లక్కీడిప్ ద్వారా182 మందినిఎంపిక చేసినట్లు కలెక్టర్ చెప్పారు.ఈ లక్కీడిప్ కార్యక్రమంలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్శ్రీనివాసులు,అసిస్టెంట్ కమిషనర్ దయాసాగర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులునాయుడు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రమేష్, డిపో సూపరింటెండెంట్ ఆయోషాబేగం, ఎక్సైజ్ పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పారిశుధ్య కార్మికులు ఎక్కడ కాలువలలో నీరు నిలవకుండా ఇప్పటికే పూడికలు తీయడం జరిగిందని ఎక్కడ ఏదేమైనా అవాంతరం నడిచిన తక్షణం వాటిని మరమ్మతు చేసేందుకు కార్పొరేషన్ లోని సాలరీ సిబ్బంది నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పరిధిలో సిద్ధంగా ఉన్నారని కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లాలోని ఎన్డిఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే సిద్ధం చేసి చేయడం జరిగింది. అదేవిధంగా సోమశిల లో ఇప్పటికే 50 టీఎంసీ పైగా నీరు నిలువ ఉండాలని పైనుంచి కడప, అన్నమయ్య జిల్లా నుంచి విస్తారంగా వర్షాలు పడి సోమశిల కు నీరు వచ్చే అవకాశం ఉన్నదని దానికి తగిన ఏర్పాట్లు చేసేందుకు సోమశిల శాఖ అధికారులను సోమశిలప్రాజెక్టువద్దఇంజనీరింగ్ స్థాయి అధికారులతో సిద్ధంగా ఉన్నారని ఏది ఏమైనా జిల్లాలో జిల్లాలో ఎక్కడ ఎటువంటి ప్రాణ నష్టం ఆస్య నష్టం జరగకుండా తగిన చర్యలు చేపట్టడం జరుగుతున్నదని జిల్లాలోని అన్ని మండలాలలో పంట కాలువలు చెరువులు వద్ద అవసరమైన మేరకు ఇసుక బస్తాలు కూడా సిద్ధం చేసుకోవడం జరిగిందని జిల్లా అధికారులు తెలియజేశారు అలాగే నెల్లూరు జిల్లాలో ముఖ్యంగా గత 24 గంటలలో ఉదయగిరి వింజమూరు ప్రాంతాల్లో అత్యధికంగా వర్షపాతం నమోదు కావడం జరిగింది నెల్లూరు జిల్లాలోని మర్రిపాడు వద్ద జాతీయ రహదారి పైన రోడ్డు మీద నీరు ప్రవహిస్తూ ఉండడంతో ఆ ప్రాంతాన్ని అంతా కూడా పోలీస్ రెవెన్యూ అధికారులు అప్రమత్తం చేసి వాహనాలు దారి మళ్ళించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ఇదే పరిస్థితులు మరో రెండు రోజులు కొనసాగే పరిస్థితి ఉన్నందున జిల్లాస్థాయి అధికారులు అంతా కూడా అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు అదేవిధంగా జిల్లా మంత్రులు డాక్టర్ నారాయణ ఆనం రామనారాయణ రెడ్డిలు జిల్లా అధికారులతో సమీక్షిస్తూ ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధం కావాలని గతంలో విజయవాడలో జరిగినఅనుభవాన్ని దృష్టిలోపెట్టుకొని అవసరమైన ఇతరజిల్లాలనుంచి కూడాసిబ్బందిని పిలిపించుకునేందుకు సిద్ధంగా వుండాలని ఆదేశించారు.

పల్లె పండుగ..ప్రగతికి బాసట :శాసనసభ్యులు ఇంటూరి

(మొదటి పేజీ తరువాయి)

కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శక్తివంతం లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా కందుకూరు నియోజకవర్గంలో అన్ని పంచాయతీలకు మౌలిక వసతులు కల్పించుటకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు,ఎంపిడిఓ విజయ, పంచాయతీ రాజ్ డి ఈ వెంకటేశ్వరరావు, చాకిచెర్ల, పెదపట్టపుపాలెం, చాగొల్లు గ్రామ పార్టీ అధ్యక్షులు మిరియం మల్లికార్జున,మిరియం భాస్కర్, ఆవుల రఘు, తమ్మినేని శ్రీనివాసులు నాయకులు పేయ్యాల అశోక్, సున్నపు రామకృష్ణ, ఆవుల జయరాం, రామ్మూర్తి, వాసు, సుదర్శి సాంబయ్య సుదర్శి శీను, చేతల భాస్కరరావు కొప్పోలు రవి, కారసాల అంకపనాయుడు, వల్లూరి వెంకటరమణయ్య, వర్ధినేని శ్రీనివాసులు, వర్ధినేని వెంకటరావు రాయపాటి మహేశ్వరరావు, కారసాల శీను కడియాల సుబ్బారావు, బిజెపి, జనసేన నాయకులు అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల సభ్యులు బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

ముంపునకు గురైన జగనన్న కాలనీల్లో కమిషనర్ సహాయక చర్యలు

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చి నగరంలో ముంపునకు గురైన జగనన్న కాలనీల్లో నగరపంచాయితీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి సందర్శించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తుఫాన్ హెచ్చరికల తో కురుస్తున్న వర్షాలకు బుచ్చి పెద్దూరు మంగలి కట్ట జగనన్న కాలనీలు జలమయమయ్యాయి. ముంపు నివారణకు ముంపునీటి కాలువ పనులను వేగవంతం చేయాలని సిబ్బంది కి కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.ఆనంతరం వరద భాధితులను పరామర్శించారు.కాలనీ వాసులకు అందుతున్న సహాయక చర్యలు, పారిశుధ్య చర్యలను మెరుగుపర్చాలని తక్షణమే వరదనీరు పోయే విధంగా చర్యలకు ఉపక్రమించాలని, సమస్యలకు శాశ్వత పరిష్కా రం చూపేందుకు వరద కాలువ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు.

చాముండేశ్వరి అలంకారంలో పోలేరమ్మ

విశాలాంధ్ర :-మనుబోలు:మనుబోలు కోదండరాంపురం దేవాంగుల వీధిలో వెలిసి ఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మవారికి సోమవారం చాముండేశ్వరి అలంకారంలో భక్తులందరికీ దర్శనమిచ్చింది. అమ్మవారికి ఉదయం పంచా మృతాలతో అభిషేకం కుంకుమార్చనలు నిర్వహించబడ్డాయి వందలాది మహిళలు అమ్మవారిని దర్శించి కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా విజ్జగిరి వెంకట్ రావు, పుష్ప సిమెంట్ బ్రిక్స్ మనుబోలు ఉభయ దాతలుగా వ్యవహరించారు.

వైద్యం వికటించి ఆసుపత్రి పాలు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలో మెడికల్ షాపులు దందా, ఆర్ఎంపీలు దోపిడీతో రోగులు అతలాకుతలమైపోతున్నారు. రోజురోజుకి పెరిగిపోతున్న ఆర్ఎంపీలు ఆగడాలు సామాన్య ప్రజల ప్రాణాలకు ముప్పు తెచ్చిపెడుతున్నాయి అనారోగ్యంతో ఒక ఆర్ఎంపీను సంప్రదించిన రోగి కి తెలిసి తెలియక వారు చేసిన వైద్యంతో ఒళ్లంతా దద్దురులు చేరి శరీరమంతా పూర్తిగా దద్దులు రావడంతో సింగరాయకొండలో మరో ప్రైవేట్ హాస్పిటల్లో చేరి ప్రాణాలతో పోరాటం చేస్తున్న సంఘటన ఉలవపాడు మండల పరిధిలో చోటుచేసుకుంది ధనార్జన ధ్యేయంగా కొనసాగుతున్న ఆర్ఎంపీల నిర్వాహం ప్రజల పాలిట శాపంగా మారింది ఎవరికి ఏ మందులు వాడాలో అధికమైన డోసులు కలిగిన మందులు వాడకూడదు అనేటువంటి కనీస అవగాహన లేకుండా విచ్చలవిడిగా మందులు వాడుతూ పేద మరియు మధ్య తరగతి వారి యొక్క సొమ్మును కొలగొట్టమే కాక వారి ఆరోగ్యానికి ప్రమాదం తెచ్చి పెడుతున్నారు. గతంలో కూడా తెలిసి తెలియక చేసిన వైద్యంతో ఒక బిడ్డ తల్లిని పోగొట్టుకున్న సంఘటన కూడా చోటు చసుకుంది ఆ తల్లి ప్రాణాన్ని 1,25,000 రేటు వేసి ఆ గిరిజన కుటుంబాలు నోరు నొక్కేసి బయటికి పోక్కనీయకుండా జాగ్రత్త పడిన సంఘటనలు లేకపోలేదు ఇలా చెప్పుకుంటూ పోతే మండల పరిధిలో ఆర్ఎంపీలు మరియు వైద్యశాలలు నిర్వహణ వైద్యానికే జబ్బు చేసింది ఏమో అన్న విధంగా తయారయింది వీటిని కట్టడం చేయవలసిన అధికారులు వీళ్ళు నెలసరి మామూళ్లకు అలవాటు పడి వారి వైపు కన్నెత్తి చూడకుండా నెలకోసారి మామూలు కోసం మాత్రమే ఇ టువైపు చూస్తూ కాలం వెళ్ళ బుచ్చు తున్నారు . వెలసి రోగుల పాలిట శాపమైంది తెలిసి కొన్ని సంఘటనలు అయితే తెలియక జరిగిన సంఘటన కో కోళ్ళలు ఇకనైనా జిల్లా అధికారులు వైద్య తనిఖీ బృందం మండల పరిధిలో ఉన్న మెడికల్ షాపులు మరియు ప్రజా వైద్యశాల పేరుతో నడపబడుతున్న ఆర్ఎంపీల హాస్పిటల్లో తనిఖీ చేసి అక్కడ ఉపయోగిస్తున్న మందులపై ఆరా తీయకపోతే పెను ప్రమాదం తప్పదని పలువురు వాపోతున్నారు.

గాయపడ్డ వారిని పరామర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: వలెటివారిపాలెం మండలం నలదలపూరు అడ్డ రోడ్డు వద్ద రోడ్డు ప్రమాదం సోమవారం తెల్లవారుజామున వలేటివారిపాలెం మండలం పోకూరు గ్రామానికి చెందిన వారు శుభకార్యానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో ఈ సంఘటన సంభవించిందికారు బోల్తా పడటంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి. ఐదుగురు గాయాలు పాలయ్యారు..స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న కందుకూరు శాసనసభ్యులు లిఇంటూరి నాగేశ్వరరావు సోమవారం ఉదయం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను చనిపోయిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

బ్రహ్మదేవంలో తుఫాన్ పనులు

విశాలాంధ్ర-ముత్తుకూరు : మండలంలోని బ్రహ్మదేవం పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి లెనిన్ స్థానిక టిడిపి నాయకులతో కలిసి తుఫాన్ సందర్భంగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల రోడ్లపై ఉన్న నీటిని తొలగించే పనులు చేపట్టారు. బ్రహ్మదేవం పంచాయతీలో పొట్టింపాడుకు వెళ్లే రోడ్డుపై నీళ్ళు నిలబడిపోవడంతో స్థానికలకు రాకపోకలకు ఇబ్బంది కలగడంతో యంత్రాల సహాయంతో ఆ నీటిని రోడ్డుపైన లేకుండా సైడ్ కాలువలోకి వెళ్లే విధంగా పనులు చేపట్టారు. అలాగే బ్రహ్మ దేవం గిరిజన కాలనీలో కూడా వర్షాలకు నీరు నిలవకుండా ముందస్తు జాగ్రత్తలు కూడా చేపట్టినట్టు స్థానిక టిడిపి నాయకులు తిరుమల శెట్టి సతీష్ నాయుడు, అలిముత్తు, అత్తిపాటి సురేష్, దాసరి శివప్రసాద్, నాగేంద్రబాబు లు తెలిపారు. తుఫాన్ సందర్భంగా భారీగా వర్షాలు పడుతున్నందున స్థానిక ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకై తాము గ్రామంలోని అన్ని వీధులలో పర్యటించి రోడ్లపై ఎలాంటి ఇబ్బంది కలగకుండా వర్షం నీటిని మురుగుని కాలువలోకి పోయే విధంగా చేయిస్తున్నామని వారు తెలిపారు. అలాగే భారీ వర్షాలకు ఇబ్బంది కలిగితే గిరిజనులను ఉన్నత పాఠశాలలోకి తరలించేందుకై పునరావాస్ కేంద్రంగా దానిని పూర్తిస్థాయిలో సిద్ధంగా చేయడం కూడా జరిగిందని సతీష్ నాయుడు తెలిపారు.

రూ.లక్ష విలువైన బంగారం అప్పగించిన కండక్టర్

విశాలాంధ్ర - దగదర్తి : ప్రయాణికురాలికి సంబంధించిన లక్ష రూపాయలు విలువైన బంగారం అప్పగించి కావలి డిపో కండక్టర్ తన నిజాయితీని చాటుకున్నారు. ఆదివారం అల్లూరు బస్సులో శ్రీహరికోట కుమారి అనే ప్రయాణికురాలు బస్సులో తన క్యాష్ పర్సును వదలి వెళ్లారు. సదరు బస్సు కండక్టర్ యన్.వెంకయ్య గమనించి, వెంటనే ఈ విషయం డిపో మేనేజర్ కు తెలియపరిచారు. డియం ఆదేశాల మేరకు సూపరిండెంటెంట్ (ట్రాఫిక్)యం.రామకృష్ణ పర్సులోని ఆధారాల మేరకు ఆ ప్రయాణికురాలిని పిలిపించి, బస్సు కండక్టర్ యం.వెంకయ్య, ఇతర సిబ్బంది సమక్షంలో పర్సులోని దాదాపు రూ.ఒక లక్ష విలువ చేసే బంగారం, రూ.3650 నగదు ప్రయాణికురాలు కుమారికి అప్పగించారు. కండక్టర్‌ను డిపో మేనేజర్ అభినందించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు : ఈనెల 16వ తేదీ వరకు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడన ద్రోని కారణంగా మండలంలో భారీ వర్షాలు, ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ బాలకృష్ణారెడ్డి, ఎంపీడీవో నాగమణి తీర ప్రాంత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం తీర ప్రాంత గ్రామాలైన పైనాపురం, నేలటూరు, కృష్ణపట్నం, దొరువుల పాలెం పంచాయతీలోని తీర ప్రాంత గ్రామాలలో వారు పర్యటించారు. కృష్ణపట్నం గ్రామంలో ఉన్న తుఫాన్ షెల్టర్‌లో ఏమీ లేకుండా పరిశుభ్రం చేసి అవసరమైతే ప్రజలను తరలించేందుకై షెల్టర్ ను సిద్ధం చేశామని వారు తెలిపారు. అలాగే సముద్రం వద్ద కు వెళ్లి పరిస్థితి ఎలా ఉందని పరిశీలించడం కూడా జరిగిందని వారు తెలిపారు. ప్రస్తుతం అంతా తాకిడి లేదని అలలు సాధారణంగానే ఉన్నాయని వారు తెలిపారు. అలాగే దొరువుల పాలెం పంచాయతీలోని వెంకన్నపాలెం మత్స్యకార గ్రామంలో ప్రజలను కూడా అప్రమత్తం చేసినట్టు ఫిషరీస్ అసిస్టెంట్ స్వాతి తెలిపారు. అవసరమైతే ఎవరైనా వరదల్లో చిక్కుకుంటే వారిని సురక్షితంగా తీసుకొని వచ్చేందుకై ఫైబర్ బోట్లను కూడా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిద్ధంగా ఉంచడం జరిగిందని ఆమె తెలిపారు. అయితే సోమవారం ఉదయం వర్షం 6 గంటలకు 53 మిల్లీమీటర్లు పడగా,, మధ్యాహ్నం 12 గంటలకు సమయానికి 43 మిల్లీమీటర్లు పడినట్టు అధికారులు తెలిపారు. అలాగే మండలంలోని ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి హేమంత్ కుమార్, వీఆర్వోలు నారాయణ, తిరుపతి, పంచాయతీ కార్యదర్శులు మస్తాన్, ప్రసాద్, హరికృష్ణ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

కంట్రోల్ రూమ్ ఏర్పాటు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : సోమవారం నుండి 17వ తేదీ వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించారు కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమీషనర్ అనూష తెలిపారు అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు బయట తిరగవద్దు అని సూచించారు తక్షణ సహాయం ఏదైనా అవసరమైనప్పుడు మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు ఈ ఫోన్ నెంబర్ కి ఫోన్ చేసి తెలుపగలరు9177700267 తెలియజేశారు .

విపత్తును దీటుగా ఎదుర్కొంటాం:తాహసిల్దార్ సుబ్బయ్య

విశాలాంధ్ర-మనుబోలు:మండలంలో విపత్తును దీటుగా ఎదుర్కొంటామని తాహసిల్దార్ సుబ్బయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ పాడుబడ్డ ఇళ్లలో ఎవరు నివాసం ఉండవద్దని సూచించారు. మత్స్యకారులు 16వ తేదీ వరకు వేటకు వెళ్లొద్దని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో ఈ విపత్తును ఎదుర్కొంటామన్నారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. కొలనుకుదురులోని తుఫాన్ షెల్టర్‌లో మౌలిక సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు. కనుపూరు కాలువ కండలేరు వాగు కింద ఉన్న వాళ్లను గుర్తించి వారందరినీ అప్రమత్తం చేసినట్లు తెలిపారు. రైతులు పొలాల్లోకి వెళ్లి చెట్ల కింద ఉండవద్దని పిడుగుపాటు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.పాడి రైతులు కూడా తమ పశు వులను చెట్ల కిందకు కట్టేయవద్దని తెలిపారు. 16వ తేదీ వరకు భారీ వర్షాలు ఉన్నందున ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.

సంగమేశ్వర కాలనీ సందర్శించిన తహసిల్దార్ :మండల కేంద్రమైన మనుబోలు సంగమేశ్వర కాలనీ తాహసిల్దార్ సుబ్బయ్య సందర్శించి కాలనీ ప్రజలను అప్రమత్తం చేశారు. ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విఆర్వోలు నాగార్జున రెడ్డి, శ్రీను వాసులు, వీఆర్ఏ రమేష్, తదితరులు ఉన్నారు.

తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర-కావలి : కావలి నియోజకవర్గం ప్రజలందరూ తుఫాన్ తీవ్రత పట్ల అవగాహన కలిగియుండి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని, ముఖ్యంగా అక్టోబర్ 14, 15 తేదీల్లో పిల్లలు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లల తల్లులు, వయో వృద్ధులు ఇల్లు విడిచి బయటకు రావద్దన్నారు. రెవెన్యూ శాఖ అధికారులు సిబ్బంది గ్రామ సచివాలయం వద్ద అందరికీ అందుబాటులో ఉండాలన్నారు. అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. కావలి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో సహాయక కేంద్రాలు ఏర్పాటు చేసి ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా ఆదుకునే విధంగా సచివాలయ ఉద్యోగులు, టిడిపి పార్టీ నేతలు సిద్ధంగా ఉండాలని కోరారు.

ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కలిసిన ఆర్డీవో వంశీకృష్ణ

విశాలాంధ్ర-కావలి : కావలి ఆర్డీవో వంశీకృష్ణ సోమవారం కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డిని ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. రెవిన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, రానున్న వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు.

అలర్ట్... అలర్ట్... అలర్ట్..

విశాలాంధ్ర-కావలి : నెల్లూరు జిల్లాకు తుఫాను హెచ్చరికల నేపథ్యంలో కావలి నియోజక వర్గ ప్రజలందరికి తెలియజేయినది ఏమనగా, తుఫాను సమయం లో తీవ్రమైన పెనుగాలులు వీచే అవకాశం మరియు పిడుగులు పడే ప్రమాదం ఉంటుంది కాబట్టి పశువుల కాపరులు, రైతులు మరియు ప్రజలందరూ అప్రమత్తం గా వుండి అవసరమైతే తప్ప బయటకి వెళ్లకుండా ముఖ్యంగా చెట్ల కింద మరియు కరెంటు స్తంభాల కింద ఉండకుండా ఇంట్లోనే సురక్షితంగా ఉంటు జాగ్రత్తలు వహించాలని, ముఖ్యంగా తీర ప్రాంత ప్రజలు మరియు మత్స్యకారులు ఇట్టి సమయం లో వేటకు వెళ్ళకుండా అప్రమత్తం గా ఉండి సురక్షిత ప్రాంతాలలో వుండాలని కోరారు..కావలి నియోజక వర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు. రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కోరారు.

సైక్లోన్ సహాయ చర్యల్లో కోస్టల్ సెక్యూరిటీ..!

విశాలాంధ్ర-కావలి రూరల్ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల వాతావరణ శాఖ తుఫాన్ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో సిఎస్ పిఎస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం ఐదు మంది కోస్టల్ సెక్యూరిటీ పోలీ సులు విస్తృతంగా రిక్కీ నిర్వహిస్తూ తుఫాన్ విపత్తు సహాయక చర్యల్లో విధులు చేపట్టారు. అధికారుల ఆదేశాల మేరకు మత్స్యకారులను సముద్రంలోనికి వేటకు వెళ్ళనీయకుండా విధి నిర్వహణ చేపట్టారు. సముద్రం అలజడిగా ఉండటం వలన సముద్రపు అలలు తాకిటి ఉవ్వెత్తున ఎగిసి పడుతున్నాయి. ప్రమాదపు హెచ్చరికలు ఎప్పటి కప్పుడు మత్స్యకారులకు తెలియజేస్తూ సహాయక చర్యలు చేస్తున్నారు.

తుఫాన్ షెల్టర్లను పరిశీలించిన ఆర్డిఓ వంశీకృష్ణ!..

విశాలాంధ్ర-కావలి రూరల్: తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో కావలి ఆర్డిఓ వంశీకృష్ణ సోమవారం కావలి తీర ప్రాంతంలో సుడిగాలి పర్యటన చేశారు. అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేస్తూ తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో పర్యటించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. దానిలో భాగంగా రాముడు పల్లెపాలెం, కరేటి వారి పాలెం లో ఉన్న తుఫాన్ రక్షిత భవనాలను స్వయంగా వచ్చి పరిశీలించారు. అక్కడ ఉన్న మౌలిక సదుపాయాల గురించి పంచాయతీ కార్యదర్శి నరేంద్రను ఆరా తీశారు. తుఫాను విపత్తు వల్ల ప్రజలకు ఎలాంటి ఆస్తి ప్రాణ నష్టం జరగకూడదని సూచించారు. అలాగే వివిధ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సేవలందించాలని సూచించారు.

నెల్లూరులో ముందస్తు జాగ్రత్త చర్యలు : కమిషనర్ సూర్యతేజ

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్ :భారీ వర్షాలు తుఫాన్ నేపథ్యంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని నెల్లూరు కార్పొరేషన్ అధికారులు అప్రమత్తమయ్యారు. మంత్రి నారాయణ ఆదేశాలతో కమిషనర్ సూర్య తేజ సోమవారం ఉదయం నుంచే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో నిమగ్నమయ్యారు. జోరు వానలో సైతం నగరంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. కాలువల్లో అడ్డంకులు తొలగించేందుకు కార్పొరేషన్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధి కారులను పురమాయించారు. వర్షపు నీరు నిలిచిపోయే ప్రాంతాలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి ఎందువల్ల నిలుస్తున్నాయి అనే విషయాన్ని కనుక్కొని అడ్డంకులను తొలగించేందుకు తగిన ఆదే శాలు ఇచ్చారు. ట్రంక్ రోడ్ లోని మినర్వా గ్రాండ్ వద్ద డ్రైన్లపై ఉన్న రాంపులను దగ్గరుండి పగలగొట్టించారు. అండర్ బ్రిడ్జిల్లో నీరు నిలబడకుండా ఎప్పటికప్పుడు నీటిని తోడేసేందుకు ఆయిల్ ఇంజన్లను ఏర్పాటు చేయించారు. స్థానిక కెవిఆర్ పెట్రోల్ స్టేషన్ నుంచి మెయిన్ రోడ్డులోని ట్రంక్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో వరద నీటి ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న దుకాణాల మెట్లు, ర్యాం పులు, ఇతర చిన్న చిన్న నిర్మా ణాలను జేసిబి యంత్రాల సహాయంతో తొలగించారు. బ్రహ్మానం దపురంలో కాల్వపై ఉన్న రాంపులను జెసిపి సహా యంతో తొలగించారు. ఎం జి బి మాల్ వద్ద కాలువ పై ఉన్న రాంపులను తొలగించి వర్షపు నీరు పోయేందుకు అడ్డంకులను తొలగించారు. 54వ డివిజన్ భగత్ సింగ్ కాలనీలో వర్షపు నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారిన చెత్తను తొలగించారు.వర్షపు నీరు రోడ్లపై నిల్వవుండకుండా అవసరమైన అన్ని చర్యలను వేగవంతం చేయాలని అధికారులు, సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. కార్పొరేషన్ లోని అన్ని శాఖల అధికారులు సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ నగరాన్ని వరద నీరు చుట్టుముట్టకుండా తగిన చర్యలు తీసుకున్నారు.

సైక్లోన్ ముందస్తు చర్యలపై అధికారులతో సమావేశం

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: ఈనెల 14 నుండి 17 లలో సైక్లోన్ ప్రభావానికి గురయ్యే అవకాశం ఉన్నందున14న జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సైక్లోన్ ముందస్తు చర్యలలో భాగంగా బుచ్చిరెడ్డిపాలెం మండల స్థాయి అధికారులతో సమావేశము నిర్వహించారు. ఈ సమావేశములో నగర పంచాయతీ పరిధిలో త్రాగు నీరు, కరెంటు, లోతట్టు ప్రాంతముల గురించి చర్చించడం జరిగింది. కావున బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ పరిధిలో సైక్లోన్ కు ముందస్తుగా చర్యలలో భాగముగా జనరేటర్లు, సామిషన్లు, వాహనములు మరియు ఇతర అవసరమైన వస్తువులు అన్ని సిద్ధం చేసుకొని, తుఫాను సమయములో ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చర్యలను తీసుకున్నామని బుచ్చి నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు.మలిదేవి కాలువ పక్కన వున్నా ప్రజలు అప్రమతంగా వుండాలన్నారు. ప్రజలందరూ 14 నుండి 17వరకు ప్రయాణాలను వాయిదా వేసుకొని అందరు ఇండ్లలోనే ఉండవలెను అని కమీషనరు విజ్ఞప్తి చేశారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ ప్రజలకు తెలియజేయుట ఏమనగా సైక్లోన్ సమయములో ఎటువంటి ఇబ్బంది వున్నప్పటికీ నగర పంచాయతీ కాల్ సెంటరు నంబరు 9505170961, 9966192018, 85001332495 3కు తెలియజేయాలని కమిషనర్ తెలియజేశారు.

బ్రాందీ షాపుల డిప్‌లో టీడీపీ నేతలే విన్నర్స్

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలో 4 బ్రాందీ షాపులకు సోమవారం లక్కిడిప్‌లో తెలుగు దేశం పార్టీ నాయకులు రెడ్డి సామాజిక వర్గానికే అదృష్టం వరించింది. మం డలం లోని జోరెపల్లి గ్రామానికి చెందిన టిడిపి అధ్యక్షులు దందొలు వేంకటేశ్వర రెడ్డి కి,సిద్ధ వరం గ్రామా నికి చెందిన రిటైర్డ్ ఆర్టీసి ఎంప్లాయి దందొలు బాలకృష్ణరెడ్డికి,మర్ల పోడి గ్రామానికి చెందిన వరదబండి వేంక టేశ్వర రెడ్డికి,రాపూరు ఓరుపల్లి వంశీ రెడ్డికి బ్రాంది షాపులు దక్కించుకున్న డిప్‌లో అదృష్టం వరించిన లక్కి వినర్స్ అయ్యారు.

ఎంపీడీఓ కార్యాలయం చినుకు పడితే చిత్తడే..!

విశాలాంధ్ర- రాపూరు: మం డల ప్రజా పరిషత్ కార్యాల యం పైన వెలుగు కోసం ఫైబర్ గ్లాస్ ఫిటింగ్‌తో పెద్ద డోమ్ ఏర్పాటు చేయడంతో ఫైబర్ గ్లాస్ పగిలి పోవడంతో వర్షం పడితె కార్యా లయం లోపలికి వచ్చే లోపలి హాల్‌లో జల మయమైంది. బక్కెట్లు పెట్టి నీళ్ళు తోడారు. కార్యాలయాలకు పని మీద వచ్చే ప్రజలు ఎక్కడ జారి పెడతామని భయాందోళన వ్యక్తం చేశారు. క్రింద ఎంపిడిఓ కార్యాలయం,పైన ఎంఆర్ఓ కార్యాల యాలు వున్నాయి. డోవమ్‌ను సరిచెసి వర్షం లోపల పడకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పంచాయతీ కార్యదర్శులతో సమావేశం

విశాలాంధ్ర-ఉదయగిరి : రాష్ట్ర ప్రభుత్వం వాతావరణ శాఖ మూడు రోజులపాటు తుఫాన్ హెచ్చరికలు చేసిన నేపథ్యంలో స్థానిక మండలం పరిధిలోని పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో అప్పాజీ సోమవారం కార్యాలయంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ.. మూడు రోజులపాటు తుఫాను తుఫాను కారణంగా భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున మండలంలోని 17 పంచాయతీల్లో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు ముందస్తుగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యదర్శులకు పలు సూచనలు సలహాలు చేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

విద్యా సంవత్సరానికి బిల్లులు ఆమోదం- హెచ్ఎం నాగేంద్రకుమార్

విశాలాంధ్ర-రాపూరు:గోనుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో డి వి సత్రం నివాసి స్వర్గీయ జాన్సన్ మిసూరిస్ ఎన్‌జీఓ వ్యవస్థాప కులు ఏర్పాటు చేసిన సిజనల్ హాస్టల్ ద్వారా విద్యార్థులకు ఉద యం, సాయంత్రం అల్పాహారం, విద్యా వాలంటీర్ వరలక్ష్మీ ప్రసాద్‌తో అదనపు బోధనా తరగతులు అందించారు. 2024-25 విద్యాసంవత్సరానికి సంబం దించిన బిల్లులు అమోదం పొందారు. రమణమ్మ కొంత మొత్తాన్ని చెల్లించారు. ఈ మొత్తాన్ని ప్రధానోపాధ్యాయులు నాగేంద్రకుమార్, ఉపాధ్యా యులు భాగ్యలక్షి, పరంధామయ్య సామాజిక ఉద్యమ కార్యాచరణలో పాలొన్న (మధ్యాహ్న భోజన నిర్వహకురాలు శంకరమ్మకు రూ.50 వేలు, వాలంటీర్ వరలక్ష్మికి రూ.12 వేలు, సహాయకులు సిహెచ్ ప్రసాద్ రూ.6 వేలు,వంట సహాయకులు ఆదిలక్ష్మి కి రూ.7 వేలు చిరంజీవి హన్విత చేతులు మీదుగా అందజేసారు.సీజనల్ హాస్టల్‌ను పాఠశాలకు కేటాయిం చిన మండల విద్యాశాఖ అధికారి గుండవోలు శ్రీనివాసులుకి,ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ రమీజ్, కుద్దూస్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

యర్రంరెడ్డి పల్లె సర్పంచ్‌ను పరామర్శించిన దారపనేని

విశాలాంధ్ర-వరికుంటపాడు : కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దార పనేని చంద్రశేఖర్ సమీప బంధువు యర్రం రెడ్డిపల్లి సర్పంచ్ నాదెండ్ల రంగయ్యను సోమవారం పరామర్శించారు. ఇటీవల కొంత అస్వస్థతకు గురైన నాదెండ్ల రంగయ్య మెరుగైన వైద్యం కోసం నెల్లూరులోని కార్పొరేట్ హాస్పటల్లో చికిత్స చేయిం చుకొని స్వగ్రామానికి చేరుకున్న సందర్భంగా దారపనేని చంద్రశేఖర్ పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యంపై అశ్రద్ధ విడనాడి ఆరోగ్యవంతులుగా ఉండేందుకు కృషి చేయాలని తెలిపారు. ఉదయగిరి మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఫోన్ ద్వారా యర్రంరెడ్డిపల్లి సర్పంచ్ నాదెండ్ల రంగయ్య ఆరోగ్యపరిస్థితిపై యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నారు. తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ దారపనేని జనార్దన్ రావు, దారపనేని కృష్ణ, మిరియం సుబ్బారాయుడు పరామర్శించిన వారిలో ఉన్నారు.

ముత్తుకూరు లిక్కర్ షాప్ అదృష్టవంతులు వీరే

విశాలాంధ్ర-ముత్తుకూరు : నెల్లూరు నగరంలో జరిగిన మద్యం షాపు నిర్వాహన లైసెన్స్ లాటరీ లక్కీ డిప్ లో ముత్తుకూరు మండలానికి చెందిన 8 షాపులకు గాను అదృష్టవంతులను వరించినాయి. 128వ షాప్ ను పోచారెడ్డి లక్ష్మి, షాప్ నెంబర్ 129 ను పొన్నబోయిన చెంచు కిషోర్, 130వ నెంబర్ షాపును పబ్బారెడ్డి సతీష్ రెడ్డి, షాప్ నెంబర్ 131 ను అల్లి శోభన్ బాబు, 132 షాపును మామిడాల మధును, 133వ షాపును మేకల హరికృష్ణ ను, షాప్ నెంబర్ 134 ను ముత్తు కూరు మండలం పైనాపురం పంచాయతీ సర్పంచ్ కావలి విజయ్ కుమార్ ను, షాప్ నెంబర్ 135 కానసాని ఆదినారాయణను అదృష్టం వరించింది. సోమవారం ఈ లక్కీ డిప్పు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఈనెల 16వ తేదీ నుండి లక్కి డిప్ ద్వారా షాపు లైసెన్స్ పొందిన యజమానులు తమ షాపులు నిర్వహణకు ఏర్పాటు చేసు కోవాల్సి ఉంటుంది. ఇప్పటివరకు ప్రభుత్వం మద్యం షాపులు గా ఉన్న మద్యం షాపులు 16వ తేదీ నుండి ప్రైవేటు వ్యక్తుల నిర్వహణలో కొనసాగనున్నాయి.

యుద్ధ ప్రాతిపదికన స్పందించిన మండల ప్రజా పరిషత్ అధికారులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరు మండలం మాచవరం ఎస్సీ కాలనీలో మురుగు కాలువలు వర్షపు నీరు చేరి కాలువలు నిండిపోయాయి. కాలనీ వాసులకు ఇబ్బంది లేకుండా జెసిబిని ఉపయోగించి నీరు బయటకు వెళ్లే మార్గంగా కాలువలు ద్వారా బయటికి పంపించారు. మండల పరిషత్ సిబ్బంది ఆ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొని సత్వరమే వర్షపు నీరును తొలగించారు.

రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్‌ను సిద్ధం చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు.!

విశాలాంధ్ర- కావలి రూరల్ : తుఫాన్ విపత్తును ఎదుర్కోవడానికి తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో 24ః7 అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తుమ్మలపెంట, సర్వాయిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ మాధురి తెలిపారు. సోమవారం కావలి మండలం తుమ్మలపెంట, సర్వాయి పాలెం ప్రాథమిక వైద్యశాల వైద్యులు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ మాధురిలు సైక్లోన్ ప్రభావం వల్ల ప్రజలు ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బంది పడకుండా ఉండేందుకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బందిని అలర్ట్ చేశారు.జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాపిడ్ రెస్పాన్స్ టీములను సిద్ధం చేశారు. ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించేందుకు సిబ్బందికి డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ మాధురి తగు సూచనలు సలహాలు ఇస్తూ పర్యవేక్షిస్తున్నారు. తీర ప్రాంతంలో కోస్టల్ బెల్ట్ లో ఉన్న 23 గ్రామాలను గుర్తించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి రాపిడ్ రెస్పాన్స్ టీములను సిద్ధం చేసి అత్యవసర వైద్య సేవ అందించడానికి విధి నిర్వహణ చేస్తున్నారు. ఏప్పటికిప్పుడు పర్యవేక్షిస్తూ వైద్య సేవలు అందిస్తున్నారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తుఫాను ప్రభావం వల్ల అత్యవసర ముందులను కూడా సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న డెలివరీ గర్భిణులను గుర్తించి ముందస్తుగా కావలి ఏరియా వైద్యశాలకు నెల్లూరు ఏరియా వైద్యశాలకు తరలించమని చూపించారు. ముందస్తుగా డెలివరీ గర్భిణీలు తుఫాను విపత్తు వల్ల ఎలాంటి ఇబ్బంది పడకుండా ఉండేందుకే తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 24 గంటలు అందుబాటులో ఉండి రాపిడ్ రెస్పాన్స్ టీమ్ లను పర్యవేక్షిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నమని డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ మాధురిలు తెలిపారు.

డీహెచ్ఎల్ ఎక్స్ప్రెస్ అంతర్జాతీయ షిప్మెంట్లపై 50 శాతం తగ్గింపు

విశాలాంధ్ర-నెల్లూరు : ఇంటర్నేషనల్ ఎక్స్ప్రెస్ సర్వీస్ ల్లో గ్లోబల్లీడర్ అయిన డీహెచ్ఎల్ ఎక్స్ప్రెస్ అంతర్జాతీయ, డొమెస్టిక్ అవుట్బౌండ్ షిప్మెంట్ల పైడిస్కౌంట్లను అందించడం ద్వారా దీపావళి పండుగఉత్సాహాన్ని పెంచుతోంది.నవంబర్ 02,వరకు ఈపరిమిత-కాలంఆఫర్,కస్టమర్లు ప్రపంచవ్యాప్తంగా ఉన్న వారిప్రియమైనవారితో పండుగశుభాకాంక్షలుబహుమతులను పంపించడానికి సహాయపడుతుంది, అదే సమయంలో ఇంటర్నేషనల్ షిప్మెంట్లపై 50% వరకు తగ్గింపు డొమెస్టిక్షిప్మెంట్లపై 40% వరకు తగ్గింపును ఆస్వాదించవచ్చు. స్టోర్ లోఆఫర్ పొందాలని ఎంచుకున్న కస్టమర్లు తమ షిప్‌మెంట్ బుక్ చేసేటప్పుడు ' దివాళి50' ప్రోమో కోడ్ ను ఉపయోగించాల్సిఉంటుంది. దీపావళిపండుగకుటుంబాలు స్వీట్లుబహుమతులను ఇచ్చిపుచ్చుకునే సందర్భం ఇది. ఈ సమయంలో ఐక్యత ప్రాముఖ్యతను డీహెచ్ ఎల్ ఎక్స్ ప్రెస్గుర్తించింది. కస్టమర్లకు విశ్వసనీయమైన నమ్మకమైన చౌకైన షిప్పింగ్ అందించడం ద్వారా మైళ్లదూరంలో ఉన్నప్పటికీ ప్రియమైనవారిని ఏకతాటిపైకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. కస్టమర్లు 3కిలోలనుండి25 కిలోల మధ్య బరువున్న ఇంటర్నేషనల్ షిప్మెంట్లపై50%వరకుడిస్కౌంట్ పొందవచ్చు.2నుండి10 కిలోల మధ్య బరువున్న డొమెస్టిక్ షిప్మెంట్లపై 40% డిస్కౌంట అందిస్తుంది. దేశవ్యాప్తంగా ఉన్న 650 డీహెచ్ఎల్ ఎక్స్ప్రెస్ సర్వీస్ పాయింట్లలో ఈ ఆఫర్ అందుబాటులోఉంది. ముఖ్యంగా, కస్టమర్ప ర్యావరణానికిఅనుగుణంగా ఉండే షిప్పింగ్ ఎంపికను ఎంచుకోవచ్చు. బుక్ అండ్ క్లెయిమ్ పద్ధతిని ఉపయోగించేడిహెచ్ఎల్ గోగ్రీన్ ప్లస్ సర్వీస్ ద్వారా, కొనుగోలు సమయంలో ఒక నిర్దిష్టపరిమాణంలో స్థిరమైన విమాన ఇంధనాన్ని 'బుక్' చేస్తాడు మరియు తరువాతగ్రీన్హౌస్ వాయు ఉద్గారాల తగ్గింపును వారి సుస్థిరత లక్ష్యాల వైపు 'క్లెయిమ్' చేస్తాడు. సుస్థిరమైన విమాన ఇంధనండిహెచ్ఎల్ కస్టమర్లకు స్కోప్ 3 గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలను తగ్గిస్తుంది. గ్లోబల్ లాజిస్టిక్స్నెట్వర్క్ అంతటా గ్రీన్హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించాలనే కంపెనీ యొక్క లక్ష్యానికిఅనుగుణంగా ఈ ప్రయత్నంచేయడంజరుగుతున్నది.డీహెచ్ఎల్ఎక్స్ప్రెస్ఇండియా సేల్స్ అండ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ సందీప్ జునేజా6 మాట్లాడుతూ"దీపావళి పండుగనుజరుపుకోవడానికి మరియు బంధాలు 8కలుపుకునే సమయం,తక్కువ రేట్ల ద్వారా విలువనుడెలివరీచేసేటప్పుడు మాకస్టమర్లనువారిప్రియమైనవారికి దగ్గరగా తీసుకువచ్చే ఒక ఆఫర్ ను అందించడానికి మేము గర్విస్తున్నాము.

తుఫాను నేపథ్యంలో విద్యుత్ శాఖ అప్రమత్తం:సిఎండి కె. సంతోషరావు

డివిజన్ల స్థాయిలో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : తుఫాను కారణంగా భారీ వర్షాలు కురుస్తున్ననేపథ్యంలో విద్యుత్ అధికారులు,సిబ్బందిఅప్రమత్తంగావుండాలనిఏపిఎస్పిడిసిఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపిఎస్ పిడిసిఎల్ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు,అన్నమయ్య,కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయిజిల్లాల పరిధిలో తుఫాను కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన సందర్భాల్లో విద్యుత్పునరుద్ధరణ పనుల పర్యవేక్షణకు నోడల్ ఆఫీసర్లను నియమించినట్లు తెలిపారు. నెల్లూరు సర్కిల్ కు చీఫ్ జనరల్ మేనేజర్ (ఎనర్జీ కన్జర్వేషన్, క్వాలిటీ కంట్రోల్) కె.ఆదిశేషయ్యను నోడల్ఆఫీసర్ గా నియమించామన్నారు.సంస్థ పరిధిలో సర్కిల్స్, డివిజన్ల స్థాయిల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సరఫరా పునరుద్ధరణ పనులను వేగవంతం చేయడం కోసం అధికారులు/ సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలను అందుబాటులోవుండాలన్నారు. వర్షం కురుస్తున్న సందర్భాల్లో ప్రజలు విద్యుత్ స్తంభాలను తాకవద్దని, లైన్ల కింద నిల్చో వద్దని సూచించారు. ఎక్కడైనా విద్యుత్స్తంభాలు కూలిపోవడం, లైన్లు తెగి పడడంలాంటి సంఘటనలను గుర్తించినట్లయితే తక్షణమే సమీపంలోని విద్యుత్ శాఖాధికారులు సిబ్బందికి గాని లేదా టోల్ ఫ్రీ నంబర్లు:1912 లేదా 1800 425 155333కు కాల్ చేసిసమాచారం అందించాలనిసూచించారు. అదేవిధంగా సంస్థ వాట్సాప్ నంబరు: 91333 31912కు విద్యుత్ సమస్యలను దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చని సూచించారు.

పెన్నానది కాంక్రీట్ వాల్‌ను వెంటనే పూర్తి చేయాలి -ఏఐవైఎఫ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పెన్నా నది కాంక్రీట్ వాల్ ని పూర్తిచేయాలని ఏఐవైఎఫ్ డిమాండ్ చేస్తూజిల్లా కన్వీనర్ షేక్ మున్న ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా షేక్ మున్న మాట్లాడుతూ రానున్నది వర్షాకాలం అని వరదలు వచ్చేందుకు అవకాశం ఉన్నందున పెన్నానది పరివాహక ప్రాంతమైన వెంకటేశ్వరపురం లోని జనార్దన్ కాలనీ ఆలీ నగర్ భగత్ సింగ్ నగర్ అనేక ప్రాంతాలు పెన్నా నది ఒడ్డున నివసిస్తున్నాయి. గతంలో ఎన్నోసార్లు వరద ముప్పు ఉన్న ప్రాంతంగా 54 డివిజన్ నిలిచింది. దీనికి గతంలో వైసిపి ప్రభుత్వం ఉన్నప్పుడు వచ్చిన వరదల కారణంగా గత వైసిపి ప్రభుత్వం ఇక్కడ కాంక్రీట్ వాల్ కట్టిస్తామని చెప్పింది. 99 కోట్లకు కాంట్రాక్ట్ ఇచ్చామని నాటి మంత్రి అనిల్ కుమార్ యాదవ్ చెప్పారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి కూడా వరదలు వచ్చినప్పుడు జనార్దన్ రెడ్డి కాలనీ, భగత్ సింగ్ కాలనీ చూసి సేఫ్టీ వాల్కట్టిస్తామని వాగ్దానాలు చేశారు.మూడేళ్ల గడిస్తున్న ఇప్పటివరకు కేవలం ఒక 200 వందల మీటర్లు కాంక్రీట్ వాల్ మాత్రమే కట్టారు. 200 మీటర్ వాల్కి 99కోట్ల ఖర్చయిందా అనిప్రశ్నించారు. ఇక్కడ వరద వచ్చినప్పుడు ఇక్కడ నివాస ఉండేవాళ్లు లక్షలరూపాయలు నష్టపోయారు. తినడానికి తిండిలేక కట్టుకునేందుకు బట్ట లేక నిత్యావసరసరుకులు అన్ని నీళ్లలో మునిగిపోయి అనేక ఇబ్బందులు పడ్డారు. వరద వచ్చిన సమయంలో ఇక్కడ ఒక పాల ప్యాకెట్ రూ.200 పెట్టికొంటున్నారు. ఇంత జరిగిన రాజకీయ నాయకులు గతంలో వైసిపి అదేవిధంగా టిడిపి వాళ్ళు వచ్చి మేమున్నాం మేము కాంక్రీట్ వాల్ కట్టిస్తాం ఈ వాగ్దానాలు చేశారు. గతప్రభుత్వం పూర్తిచేయలేక పోయింది. ఇప్పుడు టిడిపి ప్రభుత్వమైనా దీనిపైన సానుకూలంగా స్పందించి ఈ కాంక్రీట్ వాల్ పూర్తిచేసి ఈ ప్రాంత ప్రజలకు భరోసా కల్పించాలని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణని డిమాండ్‌చేసినట్లు మున్నా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు బాదుల్లా, సాబ్ భాషా, గౌస్బాషా, షబ్బీర్, ఖాజా, సుల్తాన్, సబ్జాన్, పాల్గొన్నారు.

తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కుట్టు బోయిన బ్రహ్మానందం

విశాలాంధ్ర-కావలి : కావలి ప్రాంతానికి తుఫాను ప్రభావం అధికంగా ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికతో అధికారులు అప్రమత్తం కావాలని బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మనందం సూచించారు.కావలి ప్రాంతంలో తుఫాను ప్రభావం అధికంగా ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికతో అధికారులు అప్రమత్తం కావాలని బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం తెలియజేశారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించి క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేసి ప్రతి క్షణం ఎంతో బాధ్యతగా పనిచేయాలని అధికారులను కోరారు. ప్రజలందరూ తుఫాన్ తీవ్రత పట్ల అవగాహన కలిగియుండి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని, ముఖ్యంగా అక్టోబర్ 14, 15, 16, 17 తేదీల్లో పిల్లలు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లల తల్లులు, వయో వృద్ధులు ఇల్లు విడిచి బయటకు రావద్దని కోరారు. రెవెన్యూ శాఖ అధికారులు సిబ్బంది వార్డు సచివాలయం వద్ద అందరికీ అందుబాటులో ఉండాలని కోరారు. అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. భారీ వర్షాల సూచనల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టణ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు.

తీవ్ర వర్షాల దృష్ట్యా వ్యవసాయ సహాయకులతో ఏవో సమీక్ష

విశాలాంధ్ర-కలువాయి : మండలకేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయఅధికారి ప్రతాప్ అతి తీవ్ర వర్షా ప్రభావం దృష్ట్యా వ్యవసాయ సహాయ కులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీటి ప్రభావం అధికంగా ఉన్న పంట కాలువలు,కుంటలు,నాళాలు పరిశుభ్రం చేసుకొని నీటి ప్రవాహానికి ఎటువంటి అంతరాయం కలగకుండా చూసుకోవాలని తెలియజేసారు .ప్రస్తుతం వరికోతకు వచ్చిన పంట 90 ఎకరాలు,వేరుశెనగ పంట పది ఎకరాలు సాగులో ఉన్నాయని ఆ పంటలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రాబోయే రబీ సీజన్ కు గ్రామాల వారీగా వరి, పచ్చెనగలు ఎంత అవసరమవుతాయో వ్యవసాయ సహాయకుల ద్వారా అంచనా వేసి అవసరమైన మోతాదులో ఏపి స్వీడ్స్ ద్వారా తెప్పించుకుంటామని తెలియజేసారు. ఏఈవోగా రామకృష్ణ, దాచూరు ఏఈవోగా చంద్ర శ్రీని కొత్తగా నియమించారని ఏవో తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు త్వరలో ఇళ్ల స్థలాలు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : నెల్లూ రు జిల్లాల పనిచేస్తున్న జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్ల స్థలాలు మంజూరు చేసేవిధంగా చర్యలుతీసుకుంటానని మంత్రి పొంగూరునారాయణ నెల్లూ రు జిల్లాజర్నలిస్టులకుహామీ ఇచ్చారు. సోమవారం నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలోని మంత్రి నారాయణకలిసి వినతి పత్రంఅందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకుఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కృత నిశ్చయముతో ఉన్నట్లు పేర్కొన్నారు. త్వరలోనే స్థల సేకరణ పై అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారు. పైకార్యక్రమంలో పలువురు జర్నలిస్టు పాల్గొన్నారు.

కమాండ్ కంట్రోల్ కేంద్రంలో సత్వర సాయం : మేయర్ స్రవంతి

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు కార్పొరేషన్ లోని కమాండ్ కంట్రోల్ కేంద్రం ద్వారా వరద బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు చర్యలు తీసుకున్నామని మేయర్ స్రవంతి జయవర్ధన్ తెలిపారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా అందుతున్న సహాయ సహకారాలు మేయర్ పరిశీలించారు. సోమవారం కమాండ్ కంట్రోల్ రూమ్ మేయర్ పరిశీలించి మాట్లాడారు. భారీ వర్షాలు నేపథ్యంలో స్థానికంగా సమస్యలు ఏర్పడితే 0861 2356777,0861 2316777 ఫోన్ నెంబర్లకు సమాచారం అందించి తగిన సహాయ పొందాలని మేయర్ సూచించారు. ట్యాంకర్ల ద్వారా మంచినీరు అందించేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. అనంతరం హెల్ప్ లైన్ కు వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి వెంటనే తగిన సహాయ చర్యలు తీసుకోవాలని అధికారం ఆదేశించారు.

ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని కలిసిన ఎలక్ట్రికల్ ఎ.డి.ఈ రవికుమార్

విశాలాంధ్ర-కావలి: ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. రానున్న వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించాలని, ఎప్పటికప్పుడు పరిస్థితులను పరిశీలిస్తూ ప్రమాదాలకు తావు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు..

కావలి సర్కిల్‌లో 17 మద్యం దుకాణాలు

విశాలాంధ్ర-కావలి : కావలి సర్కిల్ కు 17 మద్యం దుకాణాలను సోమవారం లక్కీ డ్రా ద్వారా 17 మంది విజేతలుగా నిలిచారని కావలి ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐ సుంకర శ్రీనివాసులు తెలిపారు. కావలి మున్సిపాలిటీ పరిధిలో ఆరు మద్యం దుకాణాలు, కావలి మండల పరిధిలో నాలుగు మద్యం దుకాణాలు, బోగోలు పరిధిలో నాలుగు మద్యం దుకాణాలు, జలదంకి మండలానికి మూడు మద్యం దుకాణాలను లక్కీ డ్రా ద్వారా 17 మంది విజేతలుగా నిలిచారు.. వారు కావలి మున్సిపాలిటీ పరిధిలో 43వ నెంబర్ గల మద్యం దుకాణాన్ని చావ మహేశ్వరరావు, 44వ నెంబర్ గల మద్యం దుకాణాన్ని ఇప్పా విక్రమ్ కుమార్ రెడ్డి, 45వ నెంబర్ గల49వ నెంబర్ గల మద్యం దుకాణాన్ని పరిమి సులోచన, 46వ నెంబర్ గల మద్యం దుకాణాన్ని వి భార్గవి, 47వ నెంబర్ గల మద్యం దుకాణాన్ని ఎన్ శ్రీనాథ్ రెడ్డి, 48వ మద్యం దుకాణాన్ని సిహెచ్ మహేంద్ర కావలి మండల పరిధిలో 49వ మద్యం దుకాణాన్ని ఓబయ్య, 50 వ నెంబర్ గల మద్యం దుకాణాన్ని డి మహేష్, 51 వ నెంబర్ గల మద్యం దుకాణాన్ని మోర్ల శ్రీను, 52వ నెంబర్ గల మద్యం దుకాణాన్ని ఇస్కా విక్రమ్ కుమార్ రెడ్డి జలదంకి మండల పరిధిలో 53వ నెంబర్ గల మద్యం దుకాణాన్ని బి హరిబాబు, 54 నెంబర్ గల మద్యం దుకాణాన్ని పి మనీష్ , 55వ నెంబర్ గల మద్యం దుకాణాన్ని ఎన్ బుజ్జమ్మ బోగోలు మండల పరిధిలో 56వ నెంబర్ గల మద్యం దుకాణాన్ని కె తిరుమలేష్ , 57వ నెంబర్ గల మద్యం దుకాణాన్ని భుజం శ్రీనివాసులు రెడ్డి, 58వ నెంబర్ గల మద్యం దుకాణాన్ని మాలేపాటి సుబ్బారావు, 59వ నెంబర్ గల మద్యం దుకాణాన్ని సానా పవన్ లు లక్కీ డ్రా ద్వారా విజేతలు గా నిలిచారని సిఐ సుంకర శ్రీనివాసులు తెలిపారు.